బళ్ళోకి పోరానాయనా

శ్రీ గోళ్ళమూడి గోపాలకృష్ణమూర్తి

తండ్రి : ఏమిరా! కిష్టి ఏంచేస్తున్నావు?

....

నిన్నేరా. మాట్లాడవేం బెల్లంకొట్టిన రాయిలాగా.

కిష్టి : ఏంచెయ్యటంలేదు.

తం : ఏంచేయకపోతే బిత్తరపోయి చూస్తున్నావెందుకు ఏదో పెద్ద నేరస్థుడిలాగా. పదిన్నరఅయినా బడికి పోలేదేం. ఇవాళ బడిలేదా ?

కి : ఉంది.

తం : ఉంటే మరి పోలేదేం.

కి : తలనొప్పిగా ఉంది.

తం : తలనొప్పా గిలనొప్పా. పద ముందు బడికి.

(తల్లి ప్రవేశిస్తుంది గదమాయింపు విని)

తల్లి : పాపం ! తలనెప్పిగా ఉందని ఇందాక అన్నం తినేటప్పుడే చెప్పాడు. అందుకని నేనే ఉండమన్నాను.

తం : ఓహో ! ఇందులో నీకూ కొంత భాగం ఉందన్నమాట. తలనెప్పి అన్నం తిన్నతరువాతనేగా వచ్చింది. అంతా దొంగవ్యవహారం. వాడి ముఖం కనపడటంలా ! నీ చనువువలననే వాడు ఎందుకూ పనికిరానివాడుగా తయారవుతున్నాడు.

తల్లి : ఏమో ! నా కెందుకొచ్చిన గొడవ మీ ఇష్టం. నే వెళ్ళి తిరగవాత పెట్టుకోవాలి. (అని వెళ్ళును)

తం : ఏమిరా ! వెళ్తావా లేదా ఇంతకూ.

కి : ఆలస్యంగా వెళ్తే తంతారు నాన్నా.

తం : ఎవ్రరా తన్నేది ?

కి : ఆచారి మేష్టారు నాన్నా.

తం : ఆయన దేనికి వస్తాడురా ?

కి : ధర్మఫారం లెక్కలు, సోషల్ష్టడీస్‌కి. పాఠం రాకపోయినా ఆలశ్యంగా పోయినా డొక్క చీలుస్తాడు.

తం : ఆయన పూర్తి పేరేమిటిరా ?

కి : అందరూ కందిపచ్చడి అంటారు నాన్నా.

తం : నీ మొఖం ! ఏడ్చావులే.

కి : ఆయనకు కందిపచ్చడి అంటే ఇష్టంట.

తం : కాదు. పిల్లల్ని కందిపచ్చడి లాగా నూర్తాడుగామాల్ను.

కి : మొన్న ఒకడిని కొడ్తే ముక్కంబడి నెత్తురు వచ్చింది. నాకు భయం. నేను పోను నాన్నా. పైగా ఈపూట రెండు పిరిడ్లూ ఆయనవే.

తం : ఏం కొట్టడు. తలనెప్పిగా ఉంటే ఆలశ్యంగా వచ్చానని చెప్పు.

కి : తలనెప్పంటే తలమీదనే కొడ్తాడు నాన్నా.

తం : ఎందుకుకొడతాడో నే చూస్తాగా. నీవు ఇంట్లోకూచుంటే నీకేం తోస్తుందిరా ?

కి : కాదు నాన్నా.

తం : నాకు తెలియదురా. తలనెప్పితో ఎట్లాగో కష్టపడి అన్నం తిన్నావుగా. అట్లాగే కొస్త కష్టపడి బడికిగూడా పో.

కి : ఇంత లేటుగా వెళ్తే తంతాడు నాన్నా !

తం : నిన్నుకాదు. ఇంకెవరినీ తన్నకుండా నేను చేస్తాగా. మేష్టరు మంచివాడయితే కుర్రవాళ్ళని కొడ్తాడా ! చేతగాకగాని.

గొప్ప గారడీ రహస్యం

భారతదేశంలో గారడీవాళ్లు కొందరు మామిడి టెంకను పాతిన వెంటనే దానికి నీరుపోసి అది చెట్టుగా మొలిచి పువ్వులు పూసి, కాయలుకూడా కాసే టట్లు చేస్తారు. ఇది గారడీవాళ్లు ఏవిధంగా చేయగల్గుతున్నారు?

శ్లో॥ యానికానిచ బీజాని
జల స్థల జజానిచ
అంకోల తైలలిప్తాని
తాని తాన్యుద్భవంతిహై.

అని ఒక శాస్త్రరహస్యం ఉంది.

తా॥ నీటివేగాని, మెట్టవేగాని, వైనవైనగింజలను ఊడుగు నూనెతో (అంకోల తైలంలో) భావనచేసి నాటితే అవి వెంటనే మొలుచును. కనుక బాగా ఎండిన మామిడి టెంకను ఊడుగు నూనెలో బాగా నానవేసి, ఆ తైలం అంతా ఆ టెంకలో ఇనికిపోయేటట్లుగా కొన్ని దినాలు నూనె గిన్నెతో సహా ఎండబెట్టాలి. ఆవిధంగా భావన చేసిన మామిడి టెంకను జాగ్రత్తగా దాచియుంచుకొని గారడీ ప్రదర్శనం చేసి చూపించవచ్చు. ఆ టెంకను నేలలో పాతిపెట్టి నీళ్లుపోసిన కొంతసేపటికి మొక్క మొలచి మరి కొంత సేపటికి పూలు పూచి, కాయలు కాస్తుంది. ఇది చాలామందికి తెలియనిరహస్యం. దీనిని మీరు కూడా రహస్యంగా ఉంచండి. ఎవ్వరికీ చెప్పవద్దు. ఈ విధంగా చేస్తే శీతాకాలంలో కూడా బంగినపల్లి మామిడిపళ్ళు కాస్తాయి- హాయిగా తినవచ్చు.

కి : అందుకే నాన్న...
తం : నేను ఉత్తరం రాసిస్తా తీసుకొని హెడ్‌మాష్టరుగారి కియ్యి.
కి : ఇస్తే కొట్టడా ?
తం : ఇంకా కొట్టడమే. కొడ్తే ఉద్యోగం ఊడదూ. పుస్తకాలు తీసుకొనిరా. ఉత్తరం పట్టుకెళ్తువుగాని. (పుస్తకాలు పట్టుకొని సీలుచేసిన కవరు పట్టుకొని కిష్టి బయలుదేరిపోవును)
తం : వచ్చేటప్పుడు జవాబు పట్టుకొని రా.
కి : (వెళ్తూ తనలో) మొన్న తెంచె క్కించాడుగా. ఇవాళ కసితీర్చుకోవాలి.
తం : ఇదుగో చూశావుటే.
తల్లి : ఏమిటండీ.
తం : వాడికి తలనెప్పిలేదు; పాడూ లేదు. ఇక ఇట్లా చెయ్యకుండా చేశాను చూచావా ! (నవ్వు)
త : ఎందుకండీ అంత నవ్వు. పాపం పిచ్చిసన్యాసిని ఏంచేస్తారో ఏమో !
తం : వీడు చెప్పినవన్నీ అబద్ధాలే. ఆచారిగారు కొడ్తారుట. అసలు కొట్టని పంతులు ఆయన ఒక్కడే. అమాయకంగా ఉంటాడని ఆడిస్తారు ఆయన్ని. ఆయనకి కందిపచ్చడంటే ఇష్టంట. అందుకని ఆయనపేరు కందిపచ్చడిట.
తల్లి : మీరూ మేష్టరయితే మీపేరూ ఏ వంకాయబజ్జనో, పచ్చిపులుసనో పెట్టేవారు. లేవండి వంటయింది.

* * *

(కిష్టి ఉత్తరం హెడ్‌మాష్టరుగారు కిచ్చి క్లాసులోకి పోతాడు)
ఆచారిగారు : ఏమిరోయి ! ఇప్పుడేనా తెల్లవారింది.
కి : కాదండీ.
ఆ : కాదండి ఏమిటిరా ! పిరీడు అయి పోవస్తుంటే.
కి : తలనెప్పిగా ఉంటే...
ఆ : అయితే ఇప్పుడెందుకు వచ్చావురా ?
కి : మా నాన్న ఇంట్లో ఉండనీయ లేదండి. మందుఇచ్చి బడికిపోయేలోగా నే పోతుందని పొమ్మన్నాడండి.
ఆ : మీ నాన్న ఎంత మంచివాడురా. నీ చదువంటే ఎంత శ్రద్ధ.
కి : (తనలో) ఇంకాసేపు వుంటే మా నాన్నకు మీ మీద ఎంత శ్రద్ధఉందో తెలుసుకుంటారుగా.
ఆ : మరి పోయిందా ఇప్పుడు.
కి : పోతూపోతూ ఉంది. (తనలో) తమ ఉద్యోగం. ఇవాళ ఎట్లాగైనా ఒప్పుకొని దెబ్బలుతింటే.
ఆ : హోంవర్కు చేశావురా ?
కి : తలనెప్పిగా ఉండి చేయలేదండి.
ఆ : తలనెప్పి లేనప్పుడు ఏంచేశావురా?
కి : సందేహం వచ్చిందండి.
ఆ : నీకు అన్నీ ధర్మసందేహాలేగా. ఎగ్గొట్టటానికి ఇదొక వంక.
కి : నిజంగా నేనండి. ఒకపనిని ఒక మనిషి పదిరోజులలో చేస్తే పదిమంది ఒక రోజులో చేస్తారుగదండి.
ఆ : దానిలో తప్పేముందిరా.
కి : ఈ సూత్రం అన్నిట్లో అన్వయించదండి.
ఆ : నీ మొఖం !
కి : ఒకపడవ పదిమైళ్ళ కాల్వని పది గంటలలో దాటితే పది పడవలు ఒక గంటలో దాటగల్గుతవండీ ?
ఒక పిల్లవాడు : నే చెపుతానండీ. గంటలో దాటుతుంది.
ఆ : ఏడిచావులే కూర్చో. ఒరే! కిష్టీ. నీకు ఈ లెక్క ఎక్కడిదిరా.
కి : మా అన్నయ్య చెప్పాడండి.

"పిల్లలు కల్లకపట మెరుగనివారు"

★

—గాంధీజీ

"పిల్లలు సహజంగా కల్లకపట మెరుగనివారు. వారి హృదయాలు ప్రేమపూరితాలు. వారి ప్రవృత్తి కరుణామయం. పిల్లలు చేసే ఆ అల్లరిలో కూడా ఎంతో అమాయకత యిమిడి వుంటుంది. ఇలాంటి యీ పవిత్ర హృదయాలకు చెడు వాసన తగలటం పెద్ద అన్యాయకనే.

ఇదే యథార్థమయితే పిల్లలందరూ మొదటినుంచీ జాగ్రతపడి, ఒకరినొకరు వున్నతాదర్శాలవైపుకు నడిపింపుకుపోవాలి. చెడు వాసనలవైపు మొగ్గుచూపుతున్నతోటి బాలబాలికలు అధఃపతితులు కాకుండా కాపాడుకోవాలి. పొరుగు పిల్లవాని ప్రవర్తనను ప్రతి బాలుడు గమనించాలి. అవసరమైతే ఒకరినొకరు మందలించుకోవచ్చు. అవతల వ్యక్తుల ప్రవర్తనను పొంచివుండి గమనించట మంటే, అదేదో ఒక పోలీసు చేసే పనిలా వుండకూడదు. మీరంతా దేవుని దూతలమన్న భావంతో నే పనిచేయాలి. దేవుడు మనం చేసే పనులను పరీక్షగాచూస్తున్నాడంటే - మనం తప్పుడు పనులు చేసినప్పుడు కొట్టి తిట్టి కూర్చోబెట్టుడా మన్న వుద్దేశ్యంతో కానేకాదుగా! మన మంచిని కోరే మరొకమనిషి, మనకంటే పెద్దవాడు, గొప్పవాడు హెచ్చరిస్తున్నట్లుగా మందలించటానికే కానీ, మనను శిక్షించటానికి ఎన్నటికీ కాదు. మీరుకూడా అలాగే పరాయిపిల్లల పనులను పొంచివుండి చూసేటప్పుడు వారిని శిక్షిద్దామని కాని, పెద్దలకు చెప్పి కొట్టిద్దామని కాని అనుకోరాదు. అవతలవాళ్లు చేస్తున్న పనిలో ఏది తప్పో వాళ్ళకు నచ్చచెప్పటమే మీ వుద్దేశంగా వుండాలి. మీలో ఎవరైనా ఒకరు అబద్ధమాడారనుకోండి. అలాంటి సందర్భంలో మీరు అతనిమీద కోపగించకూడదు. అబద్ధమాడే తత్వం పోగొట్టుకొనేటందుకు అతనికి మీరు సాయపడాలి."

(గాంధీజీ సేవాగ్రామం ఆశ్రమ బాల బాలికలకు హరిద్వార్ నుంచి వ్రాసిన లేఖలోని భాగం)

తమిళనాడుకు ఏజెంట్లు :
ఒరిస్సా, నైజామ్స్, మైసూరు, ఆంధ్రజిల్లాలకు,
సీతారామా జనరల్ స్టోర్సు.
బరహంపూరు – సికిందరాబాదు,
బెంగుళూరు – బెజవాడ – మధుర.

చదవండి! తెనుగు వార & మాసపత్రిక
జయభారత్
ఎడిటర్:–చక్రవర్తి వేణుగోపాలరావు
జాంబాగ్, హైద్రాబాదు-ద-1.

బళ్ళోకిపోరానాయనా

ఆ: మీ అన్నయ్య సలహాలు పాటించావా S. S. L. C కి మూడు జన్మలు పట్టుంది. అతి తెలివికి పోక నోరు మూసుకొని కూర్చో. (గంట మోగుతుంది. లెక్కల పిరిడు అయిపోయింది. ఇప్పుడు సోషల్ స్టడీస్. ఇప్పుడుగూడా ఆయనే)

ఆచారిగారు: క్రిందటి పాఠంలో ప్రశ్నలు వేస్తా. చదివిన వాళ్లు చేతులెత్తండి. (అందరూ ఎత్తుతారు)

ఆ: పానిపట్టు యుద్ధం ఎక్కడ జరిగిందిరా సూరీ?

సూరి: నాకు తెలియదు సార్.

ఆ: మరి చదివానని చెయ్యెందుకు ఎత్తావు?

సూరి: నాకు వచ్చిన ప్రశ్న అడుగుతారనుకొని...

కి: నే చెపుతానండి!

ఆ: నిన్నెవరడిగారురా. నోరు మూసుకొని కూర్చోక.

సూరి: మొన్న పానిపట్టుయుద్ధంవగ్గరకు వచ్చేటప్పటికి బెల్ కొట్టే పని పట్టుకొని యుద్ధం చేయకుండానే ఇంటికి పోయామండి. (అందరూ నవ్వుతారు)

ఆ: సైలెన్సు. ఏమిరా కిష్టీ?

కి: అవునండి.

ఆ: ఏమిటిరా?

కి: సైలెన్సండి.

ఆ: అది కాదురా వెంగళప్పా! పానిపట్టు ఎక్కడ జరిగిందిరా?

కి: అసలు దానిపేరు పానిపట్టు కాదండి. పారిపట్టు యుద్ధం. సురాజుద్దీలా సైన్యం పారిపోతూ ఒకబ్రిడ్జీ ఎక్కితే అది కూలిందండి. అక్కడకు రాబర్టుక్లయివు వచ్చి ఆ పారిపోయేవాళ్ళతో యుద్ధం చేశాడండి. (అందరూ నవ్వుతారు)

ఆ: ఏడిశావు. ఏళ్లు ఎగసనా బుద్ధి దిగసనా. అసలు నీవు తెలివిగలవాడివే, ఆ తెలివంతా పరీక్షలు తప్పటానికే ఉపయోగించుకొంటున్నావు. ఈతడవ ఇట్లా చేశావా తంతాను.

కి: (తనలో) నాకొక్కవల్సిందీ అదే.

ఆ: చూస్తే మీ నాన్న వేసిన మాత్రతో తలనొప్పితోపాటు నీ తలగూడా పోయినట్లుంది. ఈపూటకు బెంచీ ఎక్కు.

కి: నిన్న నేగదండి బెంచి ఎక్కింది.

ఆ: నిన్న అన్నం తిన్నావుగా ఇవాళ గూడా తిన్నావేం?

కి: నిన్న వంకాయ బజ్జీతో తిన్నానండి.

ఆ: మరి ఇవాళో!

కి: కందిపచ్చడండి. (అందరూ గొల్లున నవ్వుతారు.)

ఆ: సైలెన్సు. ఇట్రారా కిష్టీ. నీకు రోజుకొక రకం కావాలిగదూ. పట్టు (ఆ చెంపమీద నాల్గు ఈ చెంపమీద నాల్గు ఇచ్చుకుంటాడు కందిపోయేలాగా) బాగుందా. నంచుకుంటానికి కావద్దూ ఏమన్నా. ఇదిగో పట్టు (అని వీపుమీద రెండు ఇచ్చుకుంటాడు)

కి: (ఏడుపుముఖంతో తనలో) మీ పని పట్టించటానికి నాకు సాక్ష్యం దొరికిందిలెండి.

ఆ: ఇంకా చూస్తావేం. నోరుమూసుకొని బెంచీఎక్కక! (బెంచీ ఎక్కుతాడు అంతా నిశ్శబ్దం............)

[హెడ్ మాష్టరుగదిలో, పిరిడు అయిన తరువాత]

హెడ్: ఏంరా! కిష్టీ. నీ నడతేం బాగాలేదు. అంతా ఆచార్లుగారు చెప్పారు.

కి: మా నాన్న రాసిచ్చిన ఉత్తరానికి జబాబు రాయించుకురమ్మన్నారండి. నన్ను అనవసరంగా మేష్టారు కొట్టారండి.

హెడ్: వెధవ దొంగవేషాలూ నీవూ. నన్నుగూడా మోసగిద్దామనుకుంటున్నావూ. కవరులో తెల్లకాయితం పెట్టుకొచ్చి (బెత్తం తెచ్చి) హోల్డప్ యువర్ హాండ్ (అని రెండు తగిలించి) ఇకనుంచి ఇట్లా ఎప్పుడూ చేయవుగదా! ఇక పో.

(ఇంట్లో వాళ్ళ నాన్న; అమ్మలు ఎదురై)

తండ్రి: ఏంరా! జవాబు తెచ్చావా! నివ్వెందుకు తెస్తావు గ్రంథసాంగుడివాయె.

కి: (ఏడుస్తూ) ఇంక ఎప్పుడూ ఇట్లా చెయ్యను నాన్నా బుద్ధి వచ్చింది.

తం: మరి చెంపలు వేసుకోవేంరా. (నవ్వి) ఏమయిందిరా?

తల్లి: ఏమీ కాలా. మీరు చేయించిన ఘనకార్యమే. చెంపలు కనపట్టంలా. ఎర్రగా కందిపోయి. దానిమీద ఇంకా చెంపలు వేసుకోమంటానికి మీకు నోరెట్లా వచ్చిందండి.

తం: దానికి నేను కారణం గాదు. నీవు ఇచ్చిన అలుసే అట్లా చేయించింది. "రాజుకొడుకయినా గానిబుగ్గలు మెలవంది బుద్ధి రాదు" అని ఊరికనే అన్నారా?

ఇకనుంచయినా "బళ్లోకి పోరా నాయనా అంటే" "పంతుల్ని చూస్తే భయమేస్తుంది నే పోనే తల్లీ అనవుగదా?" రేపూ ఎల్లుండి శని ఆదివారాలుగామాల్ను. పోయి ఆడుకో పో. ★